# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం । 4 । జులై । 2023 । పేజీలు : 7




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– డిగ్రీ కళాశాలకు రూ. 5లక్షలు నిధులు మంజూరు



**హుజూర్‌నగర్,జూలై3,మనంన్యూస్:** పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలను సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులతో కళాశాలలో మౌలిక వసతులు, విద్యబోధన, తదితర అంశాలపై ముచ్చటించారు. విద్యార్థులకు కంప్యూటర్స్ శిక్షణకై కావాల్సిన కంప్యూటర్లు అందుబాటులో లేని విషయం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి కళాశాల ప్రిన్సిపల్ తీసుకురాగా తక్షణమే స్పందించి ఎంపీ నిధుల నుండి రూ. 5లక్షల నిధులు మంజూరు చేయించారు. కళాశాలలో ఆదనపు తరగతి గదులు, టాయిలెట్స్ నిర్మాణం, సీఎస్‌ఆర్ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, కౌన్సిలర్ కోతిసంపత్‌రెడ్డి, నాయకులు సులువ చంద్రశేఖర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో కేసీఆర్ పరిపాలన

– విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి




**భువనగిరి, జులై 3 (మనం న్యూస్):** సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోడు భూముల పట్టా పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి గిరిజనులకు పట్టాదారు పాస్పుస్తకాలు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కెసిఆర్, ప్రజల కోరిక మేరకు ప్రపంచంలోనే పరిపాలన రంగంలో ఎవరూ చేయని విధంగా కేవలం 9 ఏళ్లలో 60 ఏళ్ల బాధలు తీర్చేలా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రగతి అవకాశాలు తదితర ప్ర తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి ఏ పరిస్థితులు ఉన్నాయి, ప్రజలు ఏమి అడుగుతున్నారు, ప్రజల కోర్కెలు తీర్చాలని ముఖ్యమంత్రి ఎందుకు ముందుకు వచ్చారనేది ఆలోచించాలని అన్నారు. 2001 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ సమాజం తీర్మాణించిందని, మంచినీళ్ల పరిస్థితి దారుణంగా ఉండేదని, గ్రామాలలో బిందెలతో కిలోమీటర్ల దూరం వెళ్లే దుస్థితి అని, పట్టణాలలో కూడా ఒక బిందె నీళ్ల కోసం ట్రాక్టర్లో పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.అనేక పథకాలు, మంచినీరు, విద్యుత్, రోడ్లు, 1000 రెసిడెన్షియల్ పాఠశాలలు, నూతన మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులను మెరుగుపరచుకొని బస్తీ, పల్లె దవాఖానాలతో వైద్య రంగం విస్తతమైందని, అనేక వృత్తులలో జీవిస్తున్న వారికి సహాయపడుతూ పెన్షన్లు, కెసిఆర్ కిట్స్, ఆరోగ్య సమాజానికి తల్లిబిడ్డల రక్షణ, న్యూట్రిషియల్ కిట్స్, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక వెన్నుదన్నుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అన్ని పథకాలను ముందుకు నడుపుతున్నారని, వ్యవసాయ రంగానికి చేయూతనివ్వాలని 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తున్నారని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 3 ఏళ్లలో లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు సాధించి 50 లక్షల ఎకరాలను స్థిరీకరించారని, ముఖ్యమంత్రి కెసిఆర్ కు రైతాంగం పట్ల ప్రేమే దీనికి నిదర్శనమని, భూమి పుత్రులు గిరిజనులకు ఇబ్బంది లేకుండా, వారే పరిపాలించుకునే విధంగా తండాలను గ్రామ పంచాయితీలుగా చేసే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని, 3500 మంది సర్పంచులు పోటీపడుతూ తమ గిరిజన గ్రామ పంచాయితీలను బాగుచేసుకుంటున్నారని అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ వారి న్యాయమైన కోర్కెలను తీర్చారని అన్నారు. సమస్యలను తీర్ దేశానికి అన్నం పెట్టే రైతుకు చేయూతనివ్వాలని రైతుబంధు ఇస్తున్నారని ఈసందర్భంగా తెలిపారు. పోడు భూములకు సంబంధించిన కేసులను ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. అడవులను పెంపొందించి, పచ్చదనం పెంచాలని, రేపటి తరానికి పరిశుభమైన వాతావరణం కల్పించే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించుకున్నాక అన్ని వర్గాల కన్నా గిరిజన వర్గాల వారు చాలా లబ్ది పొందుతున్నారని అన్నారు.మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నారని, ప్రతి రంగంలో ప్రజలకు ఏమి కావాలో ..

2లో...

## భువనగిరి ఖిల్లా పై ఉద్భవించిన మరో కీర్తి కిరీటం




**భువనగిరి, జూలై (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన శ్రీ ఆర్కే హాస్పిటల్స్ డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు డాక్టర్ చావా అశ్లేష కుమార్తె చిన్నారి చావా ఆకృతి భువనగిరి పట్టణానికి మరో కీర్తి కిరీటాన్ని తెచ్చి పెట్టింది అనే చెప్పాలి. ఎంతో పేరుగాంచిన ఇండియా బుక్ ఆఫ్ రికారడ్స్ వారిచే మెడల్ మరియు సర్టిఫికెట్ అందుకున్నది. 194 దేశాలు మరియు వాటి రాజధాని నగరాలను నాలుగు నిమిషాల 35 సెకండ్ల వ్యవధిలో చూడకుండా చెప్పిన కారణంగా చిన్నారి అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా చిన్నారిని మినిస్టర్ గుంటకల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, శ్రీనివాస్ రెడ్డి మరియు డిసిపి రాజేష్ చంద్ర మరియు పాఠశాల చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా తను ఈ విజయం సాధించడానికి ఎలా కృషి చేసింది మరియు ఎవరెవరు తనకు తోడ్పాటు అందించారు అనే విషయాన్ని చిన్నారిని అడగగా ఈ మొత్తం 194 దేశాల రాజధానులను కేవలం 6 నెలల వ్యవధిలోనే నేర్చుకున్నానని రోజు రాత్రి హాస్పిటల్ నుండి వచ్చిన తర్వాత తన తండ్రి తనకు నేర్పించారని కానీ ఇంత తక్కువ సమయంలో చెప్పడం కోసం దాదాపుగా నెల రోజులు (వేసవి సెలవులు) మొత్తం సాధన చేసి ఈ విజయాన్ని సాధించగలిగానని చెప్పింది. తమ కుమార్తె అవార్డును దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని చిన్నారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

–రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**భువనగిరి, జులై 3 (మనం న్యూస్):** ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం నాడు ఆమె రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, సిఎంఆర్ రైస్, బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ , గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోడు భూముల పట్టాల పంపిణి కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో గృహలక్ష్మి క్రింద లబ్దిదారులను ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా కలెక్టర్లు మానిటరింగ్ చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ప్రతి నెలకు లక్ష్యాలను నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. ప్రభుత్వం గుర్తించిన భూమి పట్టాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, ప్రతి రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం, రైస్ మిల్లుల సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. తెలంగాణకు హరితహారం క్రింద గ్రామాల వారిగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేర ఉపాధి హామీ పథకం క్రింద పిట్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. బీసి కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం క్రింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలుకు జిల్లాల వారిగా ప్రతి నెలా గ్రౌండ్ చేయాల్సిన యూనిట్లపై లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందం ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన గ్రౌండింగ్ పూర్తి చేయాలని, గ్రామాలలో నిర్మించిన స్మశానవాటికలలో త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అధికారులతో జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, స్టాక్ వివరాల సమాచారం ప్రతిరోజూ అందించాలని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్త వహించాలని, విత్తనాల నాణ్యతపై జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో త్వరితగతిన సి.ఎం.ఆర్.మిల్లింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, మిల్లింగ్ చేసిన వెంటనే రైస్ మిల్లుల నుంచి ఎఫ్.సి.ఐ గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని..

2లో...

Follow : @Manamnews | మంగళవారం | నల్లగొండ | 04 07 2023 | www.manamnews.com | epaper.manamnews.com | నల్లగొండ

# అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలను అరికట్టాలి

**ఆత్మకూరు (ఎం), జులై 3 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ రాయగిరి రోడ్డుపై నిత్యం వందలాది ఇసుక లారీలు అధిక లోడు వేసుకుని వెళ్లడంతో ప్రజల కోసం వేసిన రోడ్లు అధికలోడు వల్ల గుంతలు ఏర్పడి అనేకమంది ప్రాణాలు కోల్పోవడం, ప్రజాధనం వృధా అవ్వడం జరుగుతుంది. తక్షణం స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి అధికలోడు రాకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం తాసిల్దారుకు వినతిపత్రం సమర్పించారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అడ్డుకుంటామని బోనగిరి పార్లమెంట్ మాజీ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ఐ సురేష్ సన్మానించిన కోడిగిరి బాబు



**చండూరు, జులై 3 (మనం న్యూస్ ):** చండూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను సోమవారం స్థానిక నాయకులు కోడి గిరి బాబు సన్మానించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ సురేష్ చండూరుకు రావడం చాలా హర్ష నియమన్నారు. ఎస్ఐ సురేష్ ఈ సందర్భంగా గిరిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం చేసిన కొండా భాస్కర్



**త్రిపురారం, జూలై 3 (మనం న్యూస్):** త్రిపురారం మండల పరిధిలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన అనుముల అంజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. సోమవారం కొండ భాస్కర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాజీ ఉప సర్పంచి మంగమ్మ, గుండెబోయిన వెంకటయ్య, సంద్రల లింగయ్య, పరమేష్, మేదర్ సైదులు, యాదగిరి, డాక్టర్ లక్ష్మణ్, అవిరేండ్ల రామకృష్ణ, శివ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఆత్మకూరు(ఎం), జూలై 3 (మనం న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. అధ్యక్షులు ఎలగందుల సైదులు, ఉపాధ్యక్షులు ఎలగందుల పెద్ద స్వామి, ప్రధాన కార్యదర్శి ఎలగందుల లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఎలగందుల చిన్నస్వామి, కోశాధికారి ఎలగందుల సతీష్ లను కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగినది.

# సంక్షేమ పథకాలతో పేదల అభివృద్ధి



**వలిగొండ, జూలై 3 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల అభివృద్ధి జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో బీటి రోడ్డు, సిసి రోడ్లను, డ్రైనేజీలను, నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఎల్ఓసి. ముఖ్యమంత్రి సహాయ నిధి అందిస్తూ అండగా ఉంటున్నదన్నారు. ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనరసింహ, స్థానిక సర్పంచ్ మీసాల శేఖర్, ఉపసర్పంచ్ సోలిపురం అరవింద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, ఎలిమినేటి సత్యనారాయణ, అయిటిపాముల ప్రభాకర్, ఎమ్మె లింగస్వామి, మాధ శంకర్ గౌడ్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు పంపిణీ



**త్రిపురారం, జులై 3 (మనం న్యూస్) :** సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో త్రిపురారం మండలం అంజన పల్లి గ్రామం పాల్తి తండా కు చెందిన 37 మంది రైతులకు 89 ఎకరాల 15 గుంటల భూమిని పంపిణీ చేయడం జరిగిందని తాసిల్దార్ కే సి ప్రమీల తెలిపారు. కార్యక్రమంలో మండల గిర్దవర్ గుండెబోయిన సైదులు, అంజనపల్లి సర్పంచ్ ఆవిరిండ్ల వీరయ్య, పంచాయతీ కార్యదర్శి జానపాటి ఝాన్సీ రైతులు పాల్గొన్నారు.

# నాట్య కళామండలి కళాకారులకు సన్మానం

**ఆత్మకూరు (ఎం), జూలై 3 (మనం న్యూస్):** గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి ఆధ్వర్యంలో నాట్య కళా మండలి కళాకారులకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర నాటకాన్ని నేర్పిస్తున్న గురువు వెంకటరమణను సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, నాట్య కళా మండలి అధ్యక్షులు గుండెగాని ఐలయ్యగౌడ్, కళాకారులు, కళామండలి సభ్యులు పాల్గొనడం జరిగింది.



## మానవీయ కోణంతో కెసిఆర్ పరిపాలన

**(మొదటి పేజీ తరువాయి)**

ఆలోచిస్తూ ప్రజలు అడగక ముందే గొప్ప కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అవతరించాక గిరిజనాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, జిల్లాలో 38 తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చడం జరిగిందని, వీటికి కొత్తగా గ్రామపంచాయితీ భవనాలను మంజూరు చేయడం జరిగిందని, గిరిజన సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం 6 నుండి 10 శాతం రిజర్వేషన్లు పెంచి విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించిందని, రెసిడెన్షియల్ , ఆశ్రమ పాఠశాలల ఏర్పాటు ద్వారా గిరిజనులలో వ్యక్తిత్వ వికాసం పెరిగే దిశగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్రెడ్డి, డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హేచ్. క్రిష్ణా రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజా రాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసి లు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు.. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద గ్రామాలలో మొక్కలు నాటేందుకు 100 శాతం పిట్టింగ్ పనులు వారంలోపు పూర్తి చేయాలని తెలిపారు. మొక్కల సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవెన్యూ ప్లాంటేషన్లో పెద్ద మొక్కలు నాటాలని, ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. బీసి కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది దరఖాస్తుదారులు ఫీల్ లెవల్లో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, వివరాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని తెలిపారు. రెండవ విడత గొర్రెల పంపిణీపై తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని, పంపిణి చేసిన యూనిట్ లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఇ. శంకరయ్య, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మణ్, జిల్లా నీటిపారుదల శాఖ డిఈ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై గోపికృష్ణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గేదెను ఢీకొని వ్యక్తి మృతి



**మోత్కూర్, జూలై 3(మనం న్యూస్) :** గేదెను ఢీకోని వ్యక్తి మృతిచెందిన సంఘటన మోత్కూర్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాపాక గ్రామానికి చెందిన సంగు కృష్ణ రెడ్డి, (38) మోత్కూర్ నుండి రాపాక గ్రామానికి తిరుగు ప్రయాణంలో గేదెను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి కొడుకు కూతురు వున్నారు పోస్టుమార్టం రిపోర్ట్ నిమిత్తం రామన్నపేట ఏరియా హాస్పిటల్ కి తరలించినట్టు పోలీసులు తెలిపారు.

## పేట అభివృద్ధిపై మంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలిః పటేల్



**సూర్యాపేట టౌన్ జూలై 03 మనం న్యూస్ః** పేట నియోజకవర్గంలో రూ. 7 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకునే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధిపనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బీనామిలను కాంట్రక్టర్లగా పెట్టుకుని లక్ష నుండి కోట్లలలో టెండర్ పనులను కట్టబెట్టి 30 శాతం కమీషన్‌ను దండుకుంటున్నాడని, చేసిన పనులనే మళ్లి చేసినట్లుగా చూపించి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నాడనని విమర్శంచారు. అధికారులను అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నాడని, మూడు సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై మున్సిపల్ కమిషనర్‌ను స్పెషల్ జివో తో ఆరు నెలలు గడవకముందే పేటకు తీసుకురావాడానికి మర్మం ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమం చేసిన నాయకులను పక్కనబెట్టి వలసవాదులను చూట్టు తిప్పుకుంటు పదవులను కట్టబెడుతున్నాడని, దీంతో బిఆర్ఎస్ నాయకులు ఆత్మగౌరవం చంపులేక పార్టీని వీడుతున్నారని, రబ్బర్ చెప్పులు వేసుకునే మంత్రికి వేల కోట్ల రూపాయలు ఎక్కడివని ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ సొమ్ముతో తానేదో ఉచితంగా క్రికెట్ కిట్లు ఇస్తున్నట్లు తన ఫోటోతో పబ్లిసిటి చేసుకుంటున్నాడని ఎద్దేవా చేశాడు. గత ఎన్నికల్లో చచ్చిచెడి 5వేల ఓట్లతో బయటపడ్డాడని, ప్రజలు బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయారని సూర్యాపేట పట్టణం రౌడీలకు అడ్డగా మారిందని, పట్టపగలే హత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పోలీసులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన వారే బిఆర్ఎస్ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో పేట నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ మంత్రి జగదీష్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ పాలనే కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు పెద్దిరెడ్డిరాజా మాట్లాడుతూ..... తన 35 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు చవిచూడని పరాభవం నాలుగు సంవ త్సరాలలో బిఆర్ఎస్ పార్టీలో చూసాన ని కనీసం మంత్రి సామాన్యులను కలిసే పరిస్థితి లేదని, చూట్టురా నలుగురు అయిదుగురు నాయకులతో రోజులు వెల్లదిస్తున్నపరిస్థితి అని, ఇదంతా ప్రజలు గమనిస్తునే ఉన్నారని, ఉద్యమంలో మంత్రికి కుడి భుజంలా పని చేసి ఆర్థికంగా ఎంతో నష్టపోయిన ఉద్యమకారులను మోసం చేశాడని దీంతో చివ్వెంల, పెన్‌పహాడ్, ఆత్మకూర్‌ఎస్, సూర్యాపేట రూరల్, పట్టణం నుండి ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హస్తం పార్టీలోచేరుతామంటు సంప్రదింపులు జరుపుతున్నారని, త్వరలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పటేల్ రమేష్‌రెడ్డి నేతృత్వంలో వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారని పేర్కోన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోదాల రంగారెడ్డి, నేరేళ్ల మధు, భాస్కర్, సూరేష్‌రెడ్డి, బాబు, చిన్న, సైదిరెడ్డి, షఫిఉల్లా, వీరన్ననాయక్, వీరమల్లు, స్వామినాయుడు, దేవేందర్, రమణారెడ్డి, కృష్ణ, ధరావత్ వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన శ్రీరామకోటీ గీత యజ్ఞం

### ......వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**చింతపల్లి జూలై 3(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో స్వర్గీయ పూరె జగన్ ఆశీస్సులతో పూరె యాదయ్య గార్డెన్స్‌లో సోమవారం 29వ శ్రీరామ కోటీ గీత యజ్ఞ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు డేరం భాస్కర్ శర్మ వేద మంత్రాలచే మండపంలో గణపతి పూజ, స్వస్తీపుణ్యావాచనం, సుదర్శనహోమం అంగరంగ వైభవంగా జరిపారు. మహాపూర్ణాహుతిభక్తి శ్రద్ధలతో చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూరె యాదయ్య పార్వతమ్మ, కుమార్లు ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు పూరె లక్ష్మణ్ శ్రీదేవీ, ధనలక్ష్మీ,వెంకటేష్ సులోచన, శ్రీనివాస్ సుకన్య, సరిత, కొండ శోభ చంద్రశేఖర్, అలంపల్లి లలిత శివ, బీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, బాదేపల్లి నిరంజన్‌గౌడ్, పోలేపల్లి నరేష్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్కార్ ను మళ్లీ గెలిపించాలి..!



**మిర్యాలగూడ జులై 03 (మనం న్యూస్) :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలకు ఆర్థిక, సామాజిక భద్రత,ఉపాధి కల్పన లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ సర్కార్ కు హ్యాట్రిక్ విజయం అందించి డెవలప్ మెంట్ ను స్వాగతించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ 29వ వార్డులో మున్సిపల్ నిధులు రూ.20 లక్షలతో చేపట్టనున్న స్టామ్ వాటర్ డ్రైన్, 32వ వార్డులోని పెట్రోల్ పంప్ ఏరియా నుంచి మసీద్ ఏ అక్బర్ వరకు టీయూఎఫ్ ఐడీసీ ఫండ్స్ రూ. 36 లక్షలతో నిర్మించనున్న 600 మీటర్ల సీసీ రోడ్డు అదే విధంగా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో డీఎంఎఫ్ టీ ఫండ్స్ రూ.15 లక్షలతో నిర్మించే పైపు కల్వర్టు,ఫార్మేషన్ రోడ్డు పనులకు రాష్ట్ర రైతు ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి,మున్సిపల్ వైస్ ఛైర్మన్ కుర్ర విష్ణు,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి,మాజీ ఏఎంసీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రానున్న మూడు నెలల్లో మిర్యాలగూడ ప్రాంతంలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర నిర్మాణ పనులను కంప్లీట్ చేస్తామన్నారు.షాదీఖాన ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి ఆపదలో, అక్కరలో భరోసాగా ఉండాలనే తన ఆశయమన్నారు.గత ప్రభుత్వాల హయాంలో మిర్యాలగూడ ఏ విధంగా అభివృద్ధి జరిగింది.ప్రస్తుతం ఏ విధంగా డెవలప్ అయిందనేది ప్రజలు గమనించి మళ్లీ తనను ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణలో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుర్ర చైతన్య,షేక్ జావేద్, ఫర్జాన మోయిస్,సాధినేని శ్రీనివాసరావు,సీనియర్ లీడర్లు అన్నభీమోజు నాగార్జునచారి, ఫహీముద్దీన్,ఎండీ హబీబ్, మాజీద్,మౌజం అలీ,జాని, చాంద్ పాష,మట్టపల్లి సైదులు యాదవ్,ఏడు కొండలు,బారెడ్డి అశోక్ రెడ్డి, లక్ష్మీనారాయణ,రవీందర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్,డీఈ సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్ జన్మదిన వేడుకలు

**....శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీనియర్ నేతలు**

**....చింతపల్లి మండల కేంద్రంలో రక్తధాన శిబిరంలో పాల్గొన్న యువకులు**



**చింతపల్లి జూలై 3(మనం న్యూస్):**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్ ఆధ్వర్యంలోసోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కోక్ కోశారు. శాల్వతో బాలునాయక్‌ను పార్టీ శ్రేణులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తధాన శిబిరంలో పాల్గొన్నారు.అనంతరం బాలునాయక్ మాట్లాడుతూ...అన్నీ వర్గాల ప్రజల సంక్షేమానికీ కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, చింతపల్లి సర్పంచి ముచ్చర్ల యాదగిరి, సింగిల్ విండో ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యులు సదానందం, మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల శేఖర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు జె.హరిలాల్ నాయక్, మండల కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, ఎండి.ఖలీల్‌బేగ్ పాల్గొన్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**.....సాయినాథ నామస్మరణతో పులకరించిన చింతపల్లి మండల కేంద్రం**

**....భక్తులకు సకల వసతి సౌకర్యాలు ఏర్పాటు....**

**.....ఆలయ అభివృద్ధికీ కృషి: ఛైర్మన్ మంచికంటి ధనంజయ్య**



**చింతపల్లి జూలై 3(మనం న్యూస్):**గురుపౌర్ణమిని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో నెలకొన్న శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయం(సాయిసన్నీధీ)లో సోమవారం దేవస్థాన ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనంజయ్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించుకున్నారు. సాయినాథ మండపంలోబ్రహ్మశ్రీ కొడకండ్ల రామశరణ్ శర్మ అమృత హస్తలతో సాయినాథునికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలోని భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి సాయినాథుని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి పూరె కృష్ణయ్య కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల పట్టాల పంపిణీ



**త్రిపురారం, జులై 3 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం నల్గొండ జిల్లా కేంద్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండలం అంజన పల్లి గ్రామం పాల్తి తండా గిరిజనులకు భూపట్టాలు అందించారు.

# షిరిడిసాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి పూజలు

**హుజూర్‌నగర్,జూలై3,మనంన్యూస్:** పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారికి పంచామృతాలు, ఆవుపాలు, తేనే, నెయ్యి, పెరుగు, పంచదార, పండ్లరసాలు, విభూతి, గంధం, పన్నీరుతో అభిషేకించిన అనంతరం అలంకరణ విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అన్నమయ్య భజన బృంధం వారిచే అద్భుతమైన భజన సాయినామ సంకీర్తన కార్యక్రమం, పూజ్యులు పెద్దగురువులు, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ సాయి సమాజం తరుపున ఘనంగా సత్కరించారు. తదుపరి మధ్యాహ్న హరతి మరియు అన్నప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం 7గంటలకు స్వామివారికి మల్లెపూల పుష్పాలతో పూజ, పల్లకిసేవ కార్యక్రమాలు అర్చకులు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, సెక్రటరీ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, జాయింట్ సెక్రటరీ ఆకుల రాము, నోముల సీతారామయ్య, పూరే వెంకయ్య, రాంబాబు, గుండా శ్రీనివాస్, సుశీలమ్మ, ఓరుగంటి రాజ్యలక్ష్మీ, అన్నమయ్య భజన మండలి బాచిమంచి కొండయ్య, భద్రీనాథ్, వెన్న పద్మ, అనంతలక్ష్మీ, సరస్వతి, శ్రావణి, సుబ్బమ్మ, అరుణ, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా ఎలగందుల శ్రీనివాస్



**ఆత్మకూరు(ఎం), జూలై 3 (మనం న్యూస్):** యాదగిరి గుట్ట శుభం గార్డెన్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఎలగందుల శ్రీనివాస్(టైలర్)ను జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా నియమిస్తూ నియామక పత్రం ను యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం ఆనందంగా ఉందని, నా బాధ్యత ను నేను నిర్వర్తిస్తానని తెలిపారు.

## సాయి బాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**ఆత్మకూరు(ఎం), జూలై 3 మనం న్యూస్):** గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని సాయి బాబా దేవాలయంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు తీగల అలివేల నరేందర్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, భక్తులు జక్క శివా రెడ్డి, కట్టెకోల హన్మంతు గౌడ్, బీసు ధనలక్ష్మి, చెరుకు విష్ణు, పోతగాని మల్లేశం, మచ్చగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ బీజేపీ

**మోత్కూరు, జూలై 3(మనం న్యూస్) :** ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఒకటి రెండో బూతులలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య పాల్గొని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో విస్తారక్ బోనం రాంరెడ్డి రైల్వే బోర్డ్ మెంబర్ కొంతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరీ శ్రీనివాస్ మున్సిపల్ అధ్యక్షుడు బయ్యాని రాజు ప్రధాన కార్యదర్శి సజ్జన మనోహర్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య బిరుదు శ్రీను మామిడాల యాకేష్ నర్సింగ్ మహేష్ జింకల మల్లయ్య పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**హుజూర్‌నగర్,జూలై3,మనంన్యూస్:** నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని ఎంపీటీసీ చీకూరి రాజారావు అన్నారు. మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో లబ్దిదారుడునేలపట్ల అంజయ్యకు మంజూరైన రూ. 1,50,00లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఎస్‌కే. హుస్సేన్‌మియా, చీకూరి సోమయ్య, దొంతగాని పుల్లయ్య పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ ప్రచార కార్యక్రమం



**గరిడేపల్లి,జూలై3,మనంన్యూస్:** మహజన్ సంపర్క్ యోజనాలో భాగంగా సోమవారం మండల ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్, ఇంఛార్జ్ విస్తారక్ రాచుమల్లు భాస్కర్‌రావుల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ 9సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా మే రేపు సబ్సే మజ్బూద్దు ఇంటింటా బీజేపీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాయినిగూడెం, కాల్వపల్ల, కాచవారిగూడెం, మంగాపురం, కట్టవారిగూడెం గ్రామాలలోని 281,282,288,289,290 బూతులలో విస్త ృతంగా ఇంటింటికి బీజేపీ గురించి ప్రధాని నరేంద్రమోడీ చేసిన అభివృద్ధి పనుల గురించి, కేంద్రప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్ళడం, దేశాన్ని అభివృద్ధి పదంతో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన బాలరాజు, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు పంపిణీ



**పాలకీడు,జూలై3,మనంన్యూస్:** క్రీడాకారుడుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మండలస్థాయి పోటీలే తొలిమెట్టు అని బెట్టెతండా సర్పంచ్ మాలోతు మోతిలాల్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని బెట్టెతండా గ్రామంలో గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బెట్టేతండా ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువకులు విద్యారంగంతో పాటు క్రీడారంగంలో రాణించాలని, మండలస్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ బహుమతి ఆతిథ్యబెట్టేతండా జట్టు గెలుపొందగా పాలకీడు జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్ విరాళంగా రూ. 20వేల 116రూపాయలతో పాటు షీల్డ్‌ను అందించారు. ఎయిర్‌పోర్టు ఉద్యోగి బండావత్ సోమ్లానాయక్ రూ. 12వేల 16లతో పాటు షిల్డ్‌ను ద్వితీయ బహుమతి పొందిన బెట్టేతండా జట్టుకు అందించారు. 3వ బహుమతి నేరేడుచర్ల ఈగిల్‌జట్టు గెలుపొందగా సజ్జాపురం కొలువు పూజారి రూ. 10వేల 16 రూపాయలు ఆ జట్టుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెట్టేతండా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, నాయకులు బండావత్ శివాజీ, శ్రీను, రమణ, సందీప్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా పల్లకిలో ఊరేగింపు



**మాడుగులపల్లి జూన్ 3( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండల పరిధిలోనికి కుక్కడం గ్రామపంచాయతీలో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో శ్రీ సమర్ధ సద్గురు సాయినాథ్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు మరియు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం కోలాటం నృత్యంతో ఘనంగా ఊరేగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా సేవకులు , కోలాటం బృందం, కోలాటం మాస్టర్ పందిరి సత్యం, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోడు రైతుల చిరకాల ఆకాంక్ష తీర్చిన కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు

### రైతుబంధు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ, జూలై 3 (మనం ప్రతినిధి):** పోడు భూముల రైతుల చిరకాల ఆకాంక్ష తీర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రైతుబంధు చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదాత్య భవనంలో పోడు రైతులకు పట్టాలి ఇచ్చిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పోడు పట్టాలను ఈరోజు ఇవ్వడంతో గిరిజనులు కేసీఆర్ ను దేవుడిచ్చిన వరం లాగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పట్టా భూములు పొందిన రైతులు కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సారధ్యంలో అన్ని రంగాలను అభివృద్ధి చేసుకుంటూ రైతులకు పట్టాలిచ్చి వెంటనే రైతుబంధు వారి అకౌంట్లో జమ చేయడం అంతేకాకుండా రైతులకు ప్రమాదం జరిగిన కుటుంబాలు ఇబ్బందులు పడకుండా వారికి బీమా వర్తించే విధంగా రైతు బీమా చేయడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన కేసీఆర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడి మృతి



**వలిగొండ, జూలై 3 (మనం న్యూస్):** మండల పరిధిలోని గొల్లేపల్లి గ్రామంలో కల్లుగీత కార్మికుడు కమ్మగోని స్వామి (52) రోజు మాదిరిగా తాటి చెట్ట ఎక్కుతుండగా సోమవారం ఈదురు గాలులకు ప్రమాదవశాత్తు మోకు జారి తాటి చెట్టు పై నుండి పడడంతో వెంటనే రామన్నపేట ఏరియా హాస్పిటల్ తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు. అనంతరం అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి గాజుల ఆంజనేయులు గౌడ్, కోశాధికారి పలుసం స్వామి గౌడ్,గ్రామ అధ్యక్షుడు కర్నాటి సైదులు గౌడ్, గంగాపురం నరసింహ, కాసుల సాయిలు, గంగాపురం కిష్టయ్య, గంగాపురం వెంకటేష్ గౌడ్లు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను అర్హులందరికి అందజేయాలి

**సూర్యాపేట టౌన్ జూలై 03 మనం న్యూస్ః**

రాష్ట్రప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులందరికి అందించాలని, లక్షాలది మంది పేదకుటుంబాలు ఇండ్లు కావాలని కోరుతుంటే ప్రభుత్వం మాత్రం వందల్లో మాత్రమే ఇండ్లు కేటాయించిందని ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదలకు సరైన గూడులేక అద్దె ఇండ్లలో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మాత్రం ఇండ్లనుఇస్తామని నమ్మిస్తుందన్నారు. లక్షలాది ఎకరాల భూమిని భూ బకాసురులు అక్రమంగా కాజేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తు కోట్లు గడిస్తున్నారని అన్నారు. ధర్నా నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ కార్యాలయం నుండి బయటకు వస్తుండటంతో వాహనాన్ని అడ్డుకుని పలు డిమాండ్లతో కూడిన వినతి



పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె వెంకటేష్, కోట రమేష్, మల్లు నాగార్జున రెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, బుర్రి శ్రీరాములు, కోట గోపి, సైదమ్మ, వెంకన్న, రాములు, రవి పాల్గొన్నారు.

## టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కొండలరావుకు సన్మానం



**నల్గొండ, జులై 3 (మనం న్యూస్ ):** డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా వైద్యాధికారి కొండలరావును టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానించారు. వైద్యశాఖ ద్వారా నలగొండ ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కరోనా సమయంలో అదే విధంగా నిత్యం ప్రజల ఆరోగ్య రక్షణకు యావత్తు వైద్యశాఖ చేస్తున్న సేవలు... ఇట్టి శాఖను అత్యంత ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న వైద్యాధికారి కొండలరావును సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఎంప్లాయిస్ చేసి చైర్మన్ ఎం శ్రవణ్ కుమార్, జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జె. శేఖర్ రెడ్డి, పట్టణ కోశాధికారి భీమనపల్లి దుర్గయ్య, జిల్లా మహిళా కార్యదర్శి డి లక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు అనురాధ, మెడికల్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ నజీర్,మెడికల్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ నాయకులు మచ్చగిరి,పట్టణ కమిటీ ఉపాధ్యక్షురాలు పద్మ,నాలుగవ తరగతి ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఏనుగు బిక్షమయ్య,ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు కే శైలజ,వెంకట్ రెడ్డి, నందు, వీరభద్రమ్మ, ప్రేమలత, భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగతికి జ్ఞానమనే వెలుగును పంచేవాడు గురువు

మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం



**నకిరేకల్, జూలై 02,(మనం న్యూస్):** గురుపౌర్ణమి సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో జరుగుతున్న గురుపౌర్ణమి వేడుకలకు హాజరయ్యారు.వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేముల మాట్లాడుతూ... వ్యాస మహర్షి పుట్టినరోజును వ్యాస పౌర్ణమి లేదా గురుపౌర్ణమి గా జరుపుకుంటామని,మనసును జ్ఞానమనే వెలుగుతో నింపే గురువును దైవసమానుడిగా భావించి పూజించే సంస్కృతి మనదని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు, సాయినాథుడి భక్తులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధంగా ప్లాస్టిక్‌ను వినిగిస్తే చర్యలు

**సూర్యాపేట టౌన్ జూలై 03 మనం న్యూస్ః**

చట్టవిరుద్ధంగా ప్లాస్టిక్‌ను వినిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, 125 మైక్రాన్లకంటే తక్కువ మోతాదు కవర్లను ఉపయోగిస్తే చర్యలు, జరిమాన విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. సోమవారం సిబ్బంది పలు దుకాణాలలో తనిఖీ చేపట్టారు. ఈనేపథ్యంలో పట్టణంలోని ధనశ్రీ బేకరీ ప్రో. జయాపాల్ కు రూ. 3000 లు, గుండా వెంకన్న కిరాణం పై రూ. 3000 లను జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, జవాన్ వెంకన్న, రఫీ, ఎల్లయ్య, మల్లిఖార్జున్,



ఖమ్రు, విక్రమ్, పరుశురాములు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవం

**గుండాల, జూలై 3(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం రోజున గురు పౌర్ణమి పురస్కరించుకొని సాయినాధునికి క్షీరాభిషేకం శత ఘటాభిషేకం పుష్పార్చనల కార్యక్రమాలను పూజారులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాధుని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ అనిల్ స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ ఎంపిటిసి కుంచాల సుశీల అంజిరెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు జువ్వాజి



కృష్ణయ్య కార్యవర్గ సభ్యులు సిద్దారెడ్డి పొడిచేటి వెంకన్న సూదగాని రామచంద్రు బజ్జురి నాగరాజు శ్యామ్ శట్టి శ్రీనివాస్ మల్లిపెద్ది నరసింహారెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులు





**తిరుమలగిరి జూలై 03 మనం న్యూస్ః** పట్టణంలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వేముల బాలరాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... మోడల్ స్కూల్ చెందిన నిమ్మలగోటి నందిని, కందిమల్ల అక్షిత ఎంపికైయ్యారని పేర్కొన్నారు. ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, ఈ నేపథ్యంలో విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

## వెంకన్న కుటుంబానికి పలువురి పరామర్శ



**త్రిపురారం, జులై 3 (మనం న్యూస్) :** త్రిపురారం మండలం హత్యకు గురైన బొల్లి గోర్ల వెంకన్న కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్ పరామర్శించారు. వెంకన్న దశదినకర్మకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్యపడవద్దని అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి మట్టయ్య చెవుల రాము గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి వెంకన్న , రమావత్ సైదా , గుడిపాటి లింగయ్య , గుడిపాటి రాంబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

**సూర్యాపేట టౌన్ జూలై 03 మనం న్యూస్ః**

ఆహార విక్రయదారులు వినియోగ దారులకు కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత, ప్రత్యేక తనిఖీ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను ఆహార భద్రత అధికారి కృష్ణమూర్తితో కలిసి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... ఆహార పదార్థాలను తయారు చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బిర్యానీలలో సహజ రంగులు మాత్రమే వాడాలని, నిర్ణీత సమయంలోనే వాటిని ఉపయోగించుకోవాలని, లైసెన్స్‌లను సకాలంలో



రెన్యూవల్ చేసుకోవాలని, లైసెన్స్ లేని వారికి రూ. 50 వేల నుండి రూ. 5లక్షల వరకు జరిమానా వేయడం జరుగుతుందని, విధిగా లైసెన్స్‌లు తీసుకోవాలని సూచించారు. నాసిరకం ఆహార పదార్థాలను, వాటిని కల్తీ చేసినట్లు నిర్ధారణ చేయబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీమా చెక్కును పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, జూలై 3(మనం న్యూస్):** చిట్యాల పట్టణ కేంద్రంలో స్వయంగా లబ్దిదారుడి ఇంటికి వెళ్ళి పార్టీ ప్రమాద భీమా చెక్కును పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఏరుకొండ మహేష్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.పార్టీ సాధారణ సభ్యత్వం కలిగి ఉండటంతో మహేశ్ తండ్రి లక్ష్మయ్య కి రూ. 2 లక్షలను మంజూరు చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా విభాగం. మంజూరైన చెక్కను నేడు స్వయంగా భాదితుడి ఇంటికి వెళ్ళి పంపిణీ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ లింగస్వామి, కౌన్సిలర్స్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావి తరాలకు మంచి విద్య, భవిష్యత్తును అందించాలిఃఎస్పీ

**సూర్యాపేట జూలై 03 మనం ప్రతినిధిః** భావితరాలకు మంచి విద్యతో భవిష్యత్తును అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని, బాల కార్మిక వ్యవ స్థలేకుండా చేయడానికి ప్రజలు బాగస్వాములు కావాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 విడుత ఆపరేషన్ ముస్కాన్‌కు సంబంధించి అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణ నిరోధం, నిరాధరణకు గురైన పిల్లల సంరక్షణ వంటి వాటిని లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఇందులో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, లేబర్ డిపార్ట్ మెంట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, షీంటీమ్, హెల్త్, రెవెన్యూ శాఖల సమన్వయంతో పని చేయడం జరుగుతుందన్నారు. బాలలను వేదింపులకు గురి చేస్తున్న, బాలల హక్కులకు భంగం కలిగిన వెంటనే 100కు, 1098కు సమాచారం ఇవ్వాలని, బాలల హక్కులకు భంగం



కలిగిస్తున్నవారిపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్మన్ రమణరావు, లేబర్ ఆఫీసర్ రాజు, డిఎస్పీ రవి, డిడిఎంహెచ్ఓ హర్షవర్ధన్, ఎస్సైలు ప్రవీణ్, సైదులు, ఇబ్రహీం, మధు, తదితరులు పాల్గోన్నారు.

**గ్రివెన్స్ డేకు 10 పిర్యాధులు**

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రివేన్స్‌డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా ధరఖాస్తు దారుల నుండి 10 పిర్యాధులను అందుకున్నట్లు పేర్కోన్నారు. అర్హతమేర పిర్యాధులను పరిశీలించి సంబంధిత అధికారులను వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఎంఆర్‌పీఎస్ నూతన గ్రామకమిటి ఎన్నిక



**హుజూర్‌నగర్,జూలై3,మనంన్యూస్ః** ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఛలో హైదరాబాద్ 25డేస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో నూతన ఎంఆర్‌పీఎస్ గ్రామకమిటీని సోమవారం ఎన్నుకోవడం జరిగింది. ఎంఆర్‌పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా రణపంగు అజయ్‌మాదిగ, ఉపాధ్యక్షుడిగా రణపంగు భిక్షం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గుండె పంగు బద్రీమాదిగ, కార్యదర్శి కాస్తాల నజీన్‌మాదిగ, అధికార ప్రతినిధిగా రణపంగు మట్టయ్య మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ సభ్యులు నందిగామ వినోద్‌మాదిగ, మాదాసు గోపిమాదిగ, అరిగెల సైదులు మాదిగ, మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనాన్ని అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్**
**బౌద్ధ సంస్క ృతి పరిశోధనా కేంద్రంగా బుద్ధవనం....**
**టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా**

**నాగార్జునసాగర్, జులై 3 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు బుద్ధవనం లో నిర్వహించిన ధర్మ చక్ర దినోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన చక్కటి జీవితానికి అష్టాంగ మార్గాన్ని అందించిన బుద్ధ భగవానుని బోధ నలను ఆచరించాల్సిన అవసరాన్ని తెలిపారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధవనం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో చేయూతని ఇచ్చారని తెలంగాణలో బౌద్ధ పర్యాటకానికి బుద్ధవనం ప్రధాన కేంద్రం అని రాబోయే రోజుల్లో మరింత మంది అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షిస్తుందన్నారు. పర్యాటక ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ నాగార్జునసాగర్ వద్ద నెలకొల్పిన బుద్ధ వనంలో మరిన్ని పర్యాటకాకర్షణలు చేర్చి ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించి దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దబోతున్నామని బౌద్ధ సంస్క ృతి నిలయంగా బుద్ధవనాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. బౌద్ధ విషయ నిపుణుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ ధర్మ చక్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఢిల్లీలోని లేడీస్ శ్రీరామ్ కాలేజీ ప్రొఫెసర్ మాయా జోషి చతురార్య సూత్రాలు, అష్టంగ మార్గం పైన, జే ఎన్ యూ ప్రొఫెసర్. సి.ఉపేందర్ రావ్ పాళీ తెలుగు భాషల అనుసంధానం పై ప్రసంగించారు. గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఏ. శ్రీధర్ మాట్లాడుతూ బౌద్ధాన్ని ఒక మతంగా కాకుండా జీవన విధానంగా స్వీకరించాలన్నారు. నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధ వనంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పిజి సెంటర్ నెలకొల్పడానికి ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామని నల్గొండ జిల్లాలోని బౌద్ధ స్థావరాలను నాగార్జునసాగర్ కు కలుపుతూ ఒక పర్యాటక వలయాన్ని అభివృద్ధి చేసేయోచనలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఓ ఎస్ డి కే. సూడాన్ రెడ్డి, బుద్ధిష్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెన్సీ ఈమని శివ నాగిరెడ్డి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు



## బౌద్ధ క్షేత్రంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**నేలకొండపల్లి, జులై 3 (మనం న్యూస్) :** మండల కేంద్రానికి సమీపంలోని బౌద్ధ స్థూపం వద్ద బుద్ధిష్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిద్దారక్కిత బన్తే వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిక్షువులకు బుద్ధ భగవానుడు సారనాద్ లోని జింకల వనములో మొట్టమొదటి ధర్మ ఉపదేశం చేసిన రోజు గురు పౌర్ణమీ లేదా బౌద్ధ పరివర్తన రోజుగా పరిగనిస్తారన్నారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ రోజును ప్రపంచములోని అన్ని బౌద్ధ క్షేత్రాలలో ఘనంగా వేడుకగా జరుపుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ సర్వ ప్రాణులతో మైత్రి భావం కలిగి వుండాలని అవి బౌద్ధ అంశాలని తెలియచేశారు. అనంతరం బౌద్ధక్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో గ్రీన్ వే సొసైటీ అధ్యక్షులు డి.రవికుమార్, బౌద్ధ కమిటి సభ్యులు పగిడికత్తుల ఈధయ్య, పగిడికత్తుల నాగరాజు, ఉపాసకులు గుండేపోగు శ్రీకాంత్, మదాసు వెంకన్న, పగిడికత్తుల రమేష్, పగిడికత్తుల లక్ష్మణ్, సైదులు, క్రాంతి, నూకల సతీష్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురి పౌర్ణమి వేడుకలు

**–పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్గొండ, జులై 3 (మనం ప్రతినిధి) :** గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు సాయిబాబా ఆలయాలను నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్లపల్లి.. హైవే రోడ్డు పక్కన .. నిర్మించనున్న సాయిబాబా దేవాలయానికి.5 లక్షల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించిన కంచర్ల.రామగిరి,ముషంపల్లి రోడ్డు,వీటి కాలనీ, సాయిబాబా దేవాలయాల్లో అన్న ప్రసాదవితరణ గావించిన.నల్గొండ ఎమ్మెల్యే.మహాత్మా గాంధీ యూనివర్సిటీ సెనేట్ సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఉమ్మడి రాష్ట్ర కల్లుగీత, రాష్ట్ర అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్.. కౌన్సిలర్లు, అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యామా కవితా దయాకర్, వట్టిపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, మారగోని గణేష్, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థి నాయకుడు



నాగార్జున, ఆయా దేవాలయ కమిటీలు, పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

**నేలకొండపల్లి, జులై 3 (మనం న్యూస్) :**

మండలంలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పోనుకుల సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సితార్, రాజు, యాకూబ్, పవన్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.